తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్ర

తెలంగాణ చరిత్రపై రేవంత్‌కు అవగాహన లేదు • విగ్రహాన్ని మారిస్తే ప్రజాగ్రహం తప్పదు • ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని కవి, గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి మదిలో ఉద్యమ సమయంలోనే ముద్రించబడిందని చెప్పారు. ఇప్పుడు విగ్రహాన్ని మారుస్తామని బయల్దేరిన రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. రాష్ట్ర చరిత్రలో తెలంగాణ తల్లి, కేసీఆర్ చిరస్థాయిలో నిలిచిపోతారని స్పష్టం చేశారు. విగ్రహాన్ని మార్చి ప్రజల వ్యతిరేకతకు లోనుకావొద్దని సూచించారు. మరిన్ని వివరాలు దేశపతి శ్రీనివాస్ మాటల్లోనే..

బతుకమ్మను తొలగిస్తే అవమానమే..

తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ప్రతిమ లేకుండా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారు. తెలంగాణ జీవన విధానం, సంస్కృతికి ప్రతీక బతుకమ్మ. మనరాష్ట్ర పండుగ బతుకమ్మ. బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలో లేకుండా చేయడమేంటి? మన సంస్కృతీసంప్రదాయాలపై ఏమాత్రం అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు.

దేవతల మెడలో నగలు, కిరీటం ఉండవా?

తెలంగాణ తల్లి అంటే దేవత. దేవతల మెడలో నగలు, తలపై కిరీటం ఉండదా? కిరీటాన్ని, నగలను తీసేసి.. ధనవంతులు, పేదలు అనే వ్యత్యాసాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ఇందిరాగాంధీ హరిద్వార్‌లో భారతమాతకు ఆలయం కట్టించారు. ఆమె నిర్మించిన భారతమాత విగ్రహానికి కిరీటం, నగలు ఉన్నాయి కదా..? మరి ఇందిరాగాంధీ చేసింది తప్పని రేవంత్‌రెడ్డి ఒప్పుకుంటారా? భారతమాత దేవత అయినప్పుడు.. తెలంగాణ తల్లి కూడా దేవతనే కదా.. పేదరికం పోయి అందరూ సుసంపన్నంగా బతకాలనే మనమందరం కోరుకుంటాం. పేదరికానికి నిదర్శనంగా తెలంగాణ తల్లిని చూపాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు.

తెలంగాణ అస్తిత్వాన్ని రూపుమాపేందుకు కుట్ర

తెలంగాణ తల్లిని ప్రజలంతా ఊరూరా ప్రతిష్ఠించారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి వచ్చి మార్చాలనుకోవడం మూర్ఖత్వం. చరిత్రను చెరిపేయాలనుకోవడం ఆయన తెలివి తక్కువతనానికి నిదర్శనం. కాకతీయ కళాతోరణం, చార్మినార్, తెలంగాణ తల్లికి నగలు ఉండొద్దని పిచ్చిపిచ్చి ఆలోచనలు చేస్తున్నారు.

కేసీఆర్ పేరును మరిపించడం ఎవరి తరమూ కాదు..

కేసీఆర్ చేపట్టిన పథకాలకు పేరు మార్చి కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కేసీఆర్ తీసుకొచ్చినవే. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క కొత్త పథకాన్నీ తీసుకురాలేదు. ఇక.. కేసీఆర్ పేరును, ఆయన చరిత్రను కదిలించడం రేవంత్‌రెడ్డికి ఎలా సాధ్యమవుతుంది? చిత్తశుద్ధి ఉంటే.. విగ్రహాల మార్పు, పథకాల పేర్ల మార్పు చేయడం కాదు. ప్రజలకు మంచి పాలనను అందించాలి. నలుగురు మెచ్చుకునేలా పాలన సాగాలి... ప్రజలకు లబ్ధి చేకూర్చే పథకాలను తొలగించి, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేయడం కాదు. రేవంత్‌రెడ్డికి ఎందుకు తెలియట్లేదో అర్థం కావడంలేదు.

జై తెలంగాణ అని ఒక్కసారైనా నినదించని రేవంత్

'రేవంత్‌రెడ్డి నోటి వెంట ఆనాడు, ఈనాడు, ఏనాడూ జై తెలంగాణ అనే నినాదం రాలేదు. జన్మభూమికి జైకొట్టకుండా.. పార్టీకి జై కొడుతున్నారు. ప్రజల బాగోగులతో రేవంత్‌రెడ్డికి అవసరంలేదు. ఆయన బాగోగులు మాత్రమే ఆయనకు కావల్సింది. రేవంత్‌రెడ్డిది అంబేద్కర్ విగ్రహానికి ఒక్క పూలమాల వేయని మూర్ఖత్వం. తెలంగాణ చరిత్ర మీద ఏమాత్రం అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ అనవాళ్లు తొలగించడానికి కుట్ర పన్నుతున్నారు.' అని దేశపతి విమర్శించారు.

రాజకీయ కుట్రతో నాపై కేసు

- తనపై ఓటమిని జీర్ణించుకోలేక చక్రధర్ కుట్రలు
- ఆధారాలు లేకుండానే పోలీసులకు ఫిర్యాదు
- ప్రాథమిక విచారణ చేయకుండానే ఎఫ్ఐఆర్
- పంజాగుట్ట స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌ను కొట్టేయండి
- హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావు పిటిషన్
- నేడు విచారించనున్న హైకోర్టు న్యాయమూర్తి

హైదరాబాద్, డిసెంబర్ 4, (నమస్తే తెలంగాణ): తనపై అసత్య ఆరోపణలతో కాంగ్రెస్ నాయకుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కుట్రపూరితంగా చేసిన ఫిర్యాదుతో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో బుధవారం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. చక్రధర్‌గౌడ్ కుట్రతోనే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేయించానంటూ తనతోపాటు రాధాకిషన్‌రావు, ఇతరులపై ఇచ్చిన ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ చేయకుండానే పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారని తెలిపారు. కేసులో తనను పోలీసులు అరెస్టు చేస్తే మచ్చలేని తన రాజకీయ జీవితానికి సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ట్యాపింగ్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన చక్రధర్ తర్వాత దానిని ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు.

ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకే కేసుల కుట్ర

'చక్రధర్‌గౌడ్ ఫోన్‌ను ట్యాపింగ్ చేయించానని పేర్కొనడం విడ్డూరం. ఫిర్యాదుదారుడికి హాని కలిగించానని చెప్పడానికి ఆధారాలు లేవు. నేను ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జనంతో మమేకం అవ్వడంతో ఓర్వలేక చక్రధర్ నిరాధార ఆరోపణలతో ఫిర్యాదు చేశారు. ఎన్నికలో నాపై చిత్తుగా ఓడిపోయారు. నా ఎన్నికను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనలేక అడ్డదారిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు'' అని హరీశ్‌రావు వివరించారు.

ఆధారరహితమైన ఆరోపణలు

''సేవా సంస్థ ద్వారా సేవ చేస్తుంటే ఓర్వలేక తాను చక్రధర్‌గౌడ్‌ను బెదిరించానని ఫిర్యాదులో పేర్కొనడం విస్తుగొల్పుతున్నది. సిద్దిపేట అసెంబ్లీ స్థానానికి బీజేపీ టిక్కెట్ రాక పోవడంతో బీఎస్పీలో చేరి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల సమయంలో కూడా బెదిరించానని చెప్పడం ఇంకా దారుణం' అని హరీశ్ పేర్కొన్నారు.

పగ, ప్రతీకారంతో కేసులపై కేసులు

పోలీసులు ప్రాథమిక విచారణ లేకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని హరీశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా కేసులు నమోదు చేయించి రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని, పగ, ప్రతీకారంతోనే కేసు నమోదు చేశారని హరీశ్‌రావు తెలిపారు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రిమినల్ ఫిర్యాదు అన్యాయమని, ఫిర్యాదులో పేర్కొన్న నేరాలతో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. దీనిని రాజకీయంగా ప్రేరేపిత కేసుగా పరిగణించి, ఫిర్యాదును ప్రాథమిక దశలోనే కొట్టేయాలని కోరారు. దీనిపై పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసు కొనసాగితే చట్ట ప్రక్రియను దుర్వినియోగం చేయడమే అవుతుందని కేసులో స్టే మంజూరు చేయాలని, తుది తీర్పులో ఫిర్యాదును కొట్టేయాలి.. అని హరీశ్‌రావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌లో హైకోర్టును కోరారు.

> 2023లో జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 83,025 భారీ మెజారిటీతో గెలుపొందాను. చట్టసభకు వరసగా ఏడుసార్లు ఎన్నికయ్యా. 2014, 2019లోనూ అసెంబ్లీకి ఎన్నికై నీటిపారుదల, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక ఇతర శాఖలకు మంత్రిగా సమర్థంగా పనిచేశా. ఉత్తమ ప్రజాప్రతినిధుల్లో ఒకరిగా నిలిచాను. ప్రజాజీవితంలో ముఖ్యంగా సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు సేవచేస్తూ అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజలతో మమేకమైన నన్ను అప్రతిష్ఠపాలు చేసేందుకే పంజాగుట్టలో తప్పుడు ఫిర్యాదు చేశారు.
>
> - హరీశ్‌రావు

తప్పుడు కేసులో అరెస్టు చేయొద్దు

తప్పుడు కేసులో తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని, కేసు దర్యాప్తుతో సహా తదుపరి ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టును హరీశ్‌రావు కోరారు. తుది ఉత్తర్వుల్లో పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. తాను మంత్రిగా ఉండగా ఫోన్ల ట్యాపింగ్ చేయించానంటూ చక్రధర్‌గౌడ్ ఈ నెల 1న చేసిన ఫిర్యాదుకు ఆధారాల్లేవని తెలిపారు. ఈ ఫిర్యాదును తీవ్ర జాప్యంతో చేయడానికి కారణాలు కూడా వివరించలేదని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై స్టే మంజూరు చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, తుది తీర్పులో ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, చక్రధర్‌గౌడ్‌ను ప్రతివాదులుగా చేర్చుతూ దాఖలు చేసిన ఈ క్రిమినల్ పిటిషన్‌ను గురువారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ విచారించనున్నారు.

కక్షపూరిత రాజకీయాలను ప్రజలు క్షమించరు

- కేసులతో భయపెట్టలేరు: కొత్త ప్రభాకర్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): కక్షపూరిత రాజకీయాలు చేస్తూ పాలన సాగిస్తామంటే ప్రజలు క్షమించబోరని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. హరీశ్‌రావుపై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రభుత్వ అవివేకమేనని పేర్కొన్నారు.

కేసులకు భయపడితే తెలంగాణ వచ్చేదా?: రసమయి

తాటాకు చప్పుళ్లకు తెలంగాణ బిడ్డలు భయపడరని హరీశ్‌రావు మీద కేసు పెడితే వెనక్కి తగ్గుతారని అనుకోవడం రేవంత్‌రెడ్డి సర్కారు అవివేకమని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. అసలు కేసులకు భయపడితే తెలంగాణ రాష్ట్రమే వచ్చేదా? అని నిప్పులు చెరిగారు.

కేసులెన్ని పెట్టినా ప్రశ్నలు ఆగవు: సుభాశ్‌రెడ్డి

ఎన్ని కేసులు పెట్టినా ప్రజల తరపున ప్రశ్నలు ఆగవనే సంగతి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హెచ్చరించారు. కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడినంత మాత్రన ప్రశ్నలు రాకుండా ఉంటాయా? అని ప్రశ్నించారు.

ప్రజాతిరుగుబాటు తప్పదు: మఠం భిక్షపతి

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): హరీశ్‌రావుపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెడితే ప్రజల తిరుగుబాటు తప్పదని టీఎస్‌టీపీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి హెచ్చరించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పాలన గాలికొదిలేశారని మండిపడ్డారు. మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు, నిర్బంధాలు చేసినా ప్రజల పక్షాన హరీశ్‌రావు కొట్లాడి తీరుతారని స్పష్టంచేశారు.

కేసును వెనక్కి తీసుకోవాలి: నవీన్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తేతెలంగాణ): మాజీ మంత్రి హరీశ్‌రావుపై ప్రభుత్వం అక్రమ కేసు పెట్టడం పట్ల ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక చీటర్ అయిన చక్రధర్‌గౌడ్ కేసులు పెడితే ఎలాంటి ఆధారాలు లేకుండానే నమోదు చేయడం అత్యంత దారుణమని తెలిపారు.



బంజారాహిల్స్‌లోని తన నివాసంలో జాగృతి సమావేశంలో మాట్లాడుతున్న కవిత, చిత్రంలో జాగృతి నేతలు మేడె రాజీవ్‌సాగర్, నవీన్ చారి, విజయ్‌భాస్కర్

హామీల అమలుపై కాంగ్రెస్‌ను వెంటాడుతాం

- ఆడబిడ్డలకు నెలకు 2500 ఇవ్వాల్సిందే
- కృష్ణా నీటిని తరలించుకుపోతున్న ఏపీ
- చోద్యం చూస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు
- నాగార్జునసాగర్‌లో కేంద్ర బలగాలేంది?
- రేవంత్‌కు ధైర్యముంటే వెనక్కి పంపాలి
- సర్కారుపై కవిత విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేసేంతవరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి ఎప్పటికప్పుడు బయటపెడుతూనే ఉంటుందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జరిగిన జాగృతి ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ "మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. రూ.2 వేలు పింఛన్ పెంచామని చెప్పారు, కానీ పెంచలేదు. ఆ బాకీని మనం వసూలు చేయాలా? వద్దా?" అని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించి నవాళ్లవుతారని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖల మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు.

రేవంత్‌రెడ్డికి కవిత సవాల్

పేగులు మెడల వేసుకుంటా అంటూ వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి నిజంగా ధైర్యం ఉంటే నాగార్జునసాగర్ వద్ద మోహరించిన కేంద్ర బలగాలను వెనక్కి పంపించి, మన నీళ్లు మనకు తీసుకురావాలని కవిత సవాల్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని చెప్పారు. కృష్ణ జలాలను ఏపీ ప్రభుత్వం తరలించుకుపోతుంటే రేవంత్ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

కేసులకు భయపడే రకం కాదు

రాజకీయాల్లో ఉండటం, కేసీఆర్ కూతురు కావటం వల్లే కేంద్ర ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి ఐదున్నర నెలలు జైలుపాలు చేసిందని కవిత ఆవేదన వ్యక్తంచేశారు. "ఏ తప్పూచేయని మనం ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. ఈ ఏడాది మొదట్లోనే తెలంగాణ జాగృతి మొదలుపెట్టిన బీసీ రిజర్వేషన్ల కార్యాచరణ కొనసాగిస్తూనే ఉన్నాం. మన కార్యక్రమం కొనసాగాల్సిందే." అని చెప్పారు.

ప్రజా జాగృతమే కర్తవ్యంగా ప్రయాణం

తెలంగాణ జాగృతి ప్రజాచైతన్యాన్ని ఎప్పుడూ విస్మరించలేదని కవిత తెలిపారు. మహిళా రిజర్వేషన్ల సాధన కోసం అనేక సదస్సులు నిర్వహించి, కేంద్రం బిల్లు పెట్టడం, ఆమోదం తెలపడంలో జాగృతి చేసిన పోరాటం ఇమిడి ఉందని తెలిపారు. తెలంగాణ జాగృతి ఏర్పాటుకు స్ఫూర్తి కేసీఆర్ అయితే, మార్గదర్శనం జయశంకర్ సార్ అని కవిత వివరించారు. విజయాల స్ఫూర్తిని కొనసాగిస్తుందని స్పష్టంచేశారు. హాస్టల్ పిల్లలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కౌశిక్‌రెడ్డిపై కేసు

సీఐతో మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, నేతలు

> మొదటిపేజీ తరువాయి...

రాకను చూసి సీఐ రాఘవేంద్ర డ్యూటీ పేరుతో బయటికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుకొని ఫిర్యాదు తీసుకోవాలని పట్టుబట్టడంతో స్టేషన్‌లోకి వెళ్లి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదును స్వీకరించి రసీదు ఇచ్చారు. అనంతరం తన విధులకు అటంకం కలిగించారన్న అభియోగంతో సీఐ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్టు హైదరాబాద్ వెస్ట్‌జోన్ డీసీపీ ఎస్ఎం విజయ్‌కుమార్ వెల్లడించారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన తమను పట్టించుకోకుండా తప్పించుకునే ప్రయత్నం చేసి చివరికి విధులను అడ్డుకున్నారన్న కారణంతో తమ ఎమ్మెల్యేపైనే కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు.

అసలేం జరిగింది?

సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని ఫిర్యాదు ఇచ్చేందుకు మధ్యాహ్నం 3 గంటలకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెళ్లగా 2.55 గంటలకే ఏసీపీ వెంకట్‌రెడ్డి పీఎస్ నుంచి వెళ్లిపోయారు. ఈక్రమంలో ఏసీపీ ఆఫీసులోకి వెళ్లి వెంకట్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడగా 'నాకు అర్జెంట్ డ్యూటీ ఉన్నది. వచ్చేందుకు అరగంట పైనే పడుతుంది. ఫిర్యాదు కాపీని సీఐకి ఇవ్వండి' అని చెప్పారు. దీంతో ఏసీపీ కార్యాలయం నుంచి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు వస్తుండటాన్ని గమనించి సీఐ రాఘవేంద్ర డ్యూటీ పేరుతో బయటికి వెళ్లే ప్రయత్నం చేశారు. తన వాహనాన్ని పోలీస్‌స్టేషన్ గేటు వద్దకు తీసుకెళ్లగా బీఆర్ఎస్ శ్రేణులు కారుతో పాటు వచ్చి సీఐని రిక్వెస్ట్ చేశారు. 'ఏసీపీ గారు మిమ్మల్ని ఫిర్యాదు తీసుకొమ్మన్నారు' అని చెప్పగా 'లేదు నాకు డ్యూటీ ఉన్నది. వెళ్తున్న కాసేపు వెయిట్ చేయండి. లేదంటే ఎస్ఐకి ఫిర్యాదు ఇవ్వండి' అంటూ వాహనంలో హడావుడిగా వెళ్తుండగా బీఆర్ఎస్ నాయకులు 'కచ్చితంగా ఫిర్యాదు తీసుకోవల్సిందే'నని పట్టుబట్టారు. అక్కడికి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వచ్చి 'ఎమ్మెల్యే వస్తే కనీసం ప్రొటోకాల్ పాటించరా? ఇదేనా మర్యాదా? కనీసం పిటిషన్ తీసుకోండి' అంటూ రిక్వెస్ట్ చేశారు. అయినా సీఐ రాఘవేంద్ర వాహనం దిగకుండా డ్యూటీ ఉందని చెప్పి వెళ్లే ప్రయత్నం చేయడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అప్పటికే సీఐ వెళ్తుండటాన్ని మీడియా వీడియోలో తీయడంతో చేసేది లేక ఆయన వాహనం దిగి స్టేషన్‌లోకి వెళ్లారు. అనంతరం పాడి కౌశిక్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ ఫిర్యాదును స్వీకరించి రశీదు ఇచ్చారు. పోలీసు స్టేషన్‌లోనే ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ప్రొటోకాల్ ఉంటుందని, దాన్ని పట్టించుకోకుండా తాము ఫిర్యాదు చేసేందుకు వస్తే ఎలా బయటకు వెళ్లిపోతారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి పదవి లేని సీఎం సోదరులకు పోలీసులు వంగివంగి దండాలు పెడుతున్నారని, ఎమ్మెల్యే వస్తే ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తన ఫోన్‌ను కొంతకాలంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి ట్యాప్ చేస్తున్నారని, తనను తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తగు చర్యలు తీసుకోవాలని, వెంటనే కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, ముఠా జైసింహ, ప్రశాంత్‌కుమార్ రెడ్డి, కురవ విజయ్‌కుమార్, మన్నె గోవర్ధన్ రెడ్డి, కరాటేరాజు డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేపైనే కేసు

విధి నిర్వహణలో ఉన్న ఇన్‌స్పెక్టర్‌ను అడ్డుకున్నందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశామని హైదరాబాద్ వెస్ట్‌జోన్ డీసీపీ ఎస్ఎం విజయ్‌కుమార్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం సీఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. ఎమర్జెన్సీ డ్యూటీపై పీఎస్ నుంచి వెళ్తున్న సీఐని కౌశిక్‌రెడ్డి తన అనుచరులు అడ్డుకున్నారని, పీఎస్‌లోని అడ్మిన్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు ఇవ్వొచ్చని చెప్పినా వినకుండా సీఐ వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని, తాను తిరిగి వచ్చేదాకా వేచి ఉండాలని చెప్పినా వినలేదని డీసీపీ వెల్లడించారు. కేసు దర్యాప్తు చేసి కౌశిక్‌రెడ్డి, ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఎస్‌లో ఫిర్యాదు చేయాలనుకునేవారు రిసెప్షన్‌లో సమర్పించి రసీదు పొందవచ్చని తెలిపారు. అంతేకానీ విధి నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరించడం, అడ్డుకోవడం శాంతి భద్రతలకు విఘాతం కల్పించడమేనని చెప్పారు.

ప్రజల గొంతుకై హరీశ్‌రావు ప్రశ్నిస్తే కేసులా?

- విత్‌డ్రా అయిన కేసును తిరగతోడిన ప్రభుత్వం
- ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 4: ప్రజల గొంతుకై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే మాజీమంత్రి హరీశ్‌రావుపై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. హరీశ్‌పై కోపంతో చక్రధర్‌గౌడ్ ద్వారా ప్రభుత్వం కేసులు పెట్టిస్తున్నదని చెప్పారు. జూన్‌లో ఫిర్యాదు చేస్తే నవంబర్‌లో కేసు విత్‌డ్రా చేసుకున్నారని గుర్తుచేశారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ పూర్తి రుణమాఫీ చేయకుండా చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, మాజీ జడ్పీటీసీ మల్లేశం, మండలాధ్యక్షులు మధు, నవాజ్‌మీరా, కౌన్సిలర్ చందు, కనకయ్య పాల్గొన్నారు.

మహిళా, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

- కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ లేకపోవడం దారుణం
- రాష్ట్రంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే
- సామాజిక న్యాయ సదస్సులో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): చట్టసభల్లో మహిళా, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని రాజ్యసభసభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కేంద్రానికి డిమాండ్ చేశారు. ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో ఆలిండియా ఫెడరేషన్ ఫర్ సోషల్ జస్టిస్ 3వ జాతీయ సదస్సును బుధవారం నిర్వహించింది. సదస్సులో పాల్గొన్న వద్దిరాజు మాట్లాడుతూ మోదీ ఓబీసీకి చెందిన వారే అయినప్పటికీ న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణలో సామాజిక న్యాయం లభించిందని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అణిచివేతలు, కూల్చివేతలు తప్ప ఏమీలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, కులగణన చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తుచేశారు.

కేంద్రం సహజవాయువుపై దృష్టి పెట్టాలి: వద్దిరాజు

దేశీయ వినియోగం, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా స్థానికంగా సహజ వాయువు ఉత్పత్తులపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని వద్దిరాజు రవిచంద్ర కేంద్రానికి సూచించారు. పార్లమెంట్ కమిటీ హాలులో స్థాయీ సంఘం సమావేశంలో వద్దిరాజుతోపాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. పెట్రోలియం,సహజ వాయువు ఉత్పత్తులు, వాటి ధరలు, రవాణా, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆయన పలు సూచనలు చేశారు.

రేవంత్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్!

- బీఆర్ఎస్ నేతల ఫోన్లపై నిఘా
- రేవంత్ డైరెక్షన్‌లోనే దుశ్చర్య
- నన్ను డ్రగ్స్ కేసులో ఇరికించే కుట్ర
- వార్డుమెంబర్ కూడా కాని సీఎం బ్రదర్స్‌కు మర్యాదలేంది?
- ఎమ్మెల్యే వస్తే తప్పించుకుంట